ఇంటింటా సంక్షేమ ఫలాలు

- సుపరి పాలన కోసమే కొత్త మండలాలు
- పని చేసే వారికి పట్టం కట్టాలి
- ప్రతి పక్షాలవి గాలి మాటలు
- 45 రోజులలో అర్హులందరికీ పట్టాలు
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- కలెక్టర్‌తో కలిసి పలు అభివృద్ధి పనులకు శుంకుస్థాపన

రేగొండ (గోరికొత్తపల్లి), అక్టోబర్ 6 : ప్రభుత్వ సంక్షేమ ఫలాలు తెలంగాణలోని గడప గడపకూ చేరి వారి ఆర్థిక పురోభివృద్ధికి దోహద పడుతున్నాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరరమణారెడ్డి అన్నారు. మండలంలోని జగ్గయ్యపేట, సుల్తాన్‌పూర్‌లో పలు అభివృద్ధి పనులకు, గోరికొత్తపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం బతుకమ్మ చీరెలు, రైతులకు పట్టా పాస్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సుపరిపరిపాలన అందించేందుకే సీఎం కేసీఆర్ కొత్త మండలాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పథకాలతో ప్రజలు ఆర్థికాభివృద్ధి చెంది సమాజంలో తలెత్తుకొని జీవిస్తున్నారని తెలిపారు. విద్యకు ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి, కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించి, పిల్లలకు టిఫిన్, భోజనం అందిస్తున్నదన్నారు. ప్రతి పక్షాలవి గాలి మాటలని, వారు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో లేని పథకాలు తెలంగాణలో ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. పని చేసే వారికే ప్రజలు పట్టం కట్టాలని, అప్పుడే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఏటా ఆడపడుచులకు ప్రభుత్వ కానుకగా బతుకమ్మ చీరెలు అందజేస్తున్నదని, మనసున్న మహారాజు సీఎం కేసీఆర్ అన్నారు. రానున్న ఎన్నికలో ప్రజలు భారీ మెజార్టీతో గెలిపిస్తే తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని గండ్ర అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ 45 రోజుల్లో జిల్లాలో పోడు, ఇతర భూసమస్యలు శాశ్వతంగా పరిష్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ఊమాశంకర్ ప్రసాద్, అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్‌డీవో రమాదేవి, తహసీల్దార్లు సత్యనారాయణస్వామి, రవి కుమార్, ఎంపీడీవో సురేందర్‌గౌడ్, ఎంపీపీ పున్నం లక్ష్మి, జడ్పీటీసీ సాయిని విజయ, సర్పంచ్‌లు పాతపెల్లి సంతోష్, అంబాల చందుగౌడ్, సూదనబోయిన రజిత, ఎంఏ హమీద్, దుగ్యాల సునీత, గండు కుమార్, కేసిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, మటిక సంతోష్, పున్నం రవి, సాయిని ముత్యంరావు, కానుగంటి శ్రీనివాస్, కోలెపాక భిక్షపతి, సామాల పాపిరెడ్డి, జూపాక నీలాంబరం తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయానికి శంకుసాథన చేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

జిల్లా దవాఖానలో కార్పొరేట్ సేవలు

- ప్రజలు వినియోగించుకోవాలి
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రంలోని దవాఖానలో కార్పొరేట్ ఆస్పత్రికి దీటుగా వైద్య సేవలు అందుతున్నాయని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగిచుకోవాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. జిల్లా ప్రధాన ఆస్పత్రిలో రూ. 37 లక్షలతో నిర్మించిన రోగి సహాయకుల విశ్రాంతి గదిని, రూ.40 లక్షలతో ఏర్పాటు చేసిన బ్లడ్, ప్లేట్‌లెట్స్ వేరు చేసే యంత్రాన్ని ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా ఆస్పత్రిలో ఇప్పటికే అన్ని విభాగాల వైద్యం అందుబాటులోకి వచ్చిందని, అయినప్పటికీ ప్రజలు ప్రైవేట్‌కు వెళ్లి ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. విష జ్వరాలు, డెంగీ, మలేరియాకు ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేసి చికిత్సలు అందిస్తున్నారన్నారు. ఆస్పత్రిలో ప్రతి రోజూ మధ్యాహ్నం జీఎంఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో రోగి సహాయకులకు ఉచితంగా భోజనం అందిస్తున్నామన్నారు. కలెక్టర్ భవేశ్‌మిశ్రా మాట్లాడుతూ ఆస్పత్రిలో రోగుల సౌకర్యార్థం అన్ని సౌకర్యాలు కల్పించామని, మెడికల్ కళాశాల ప్రారంభం కావడంతో అన్ని విభాగాల వైద్యులు జిల్లా ఆస్పత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, ఆస్పత్రి సూపరింటెండెంట్ నవీన్‌కుమార్, పార్టీ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నా క్లయింటు శుభం Housing Development Finance Company Ltd., Wgl తెలియజేయునది ఏమనగా నా క్లయింటు వద్దకు శ్రీ తంగెట్టి సతీష్, తండ్రి: యాదగిరి, R/o. H.No. 13-283/1, భూపాలపల్లి, జిల్లా జయశంకర్ భూపాలపల్లి గారు నా క్లయింటు వద్దకు Regd. Doc.No. 4924/2023 ద్వారా కొనుగోలు చేసిన H.No. 18-94 in Ward No. 18 extent of 73 Sq.Yards, Bhupalpally (V), Jayashankar Bhupalpally Dist., East: House of Chandu Chitari, West: House of Anjala Lalitha, North: House of Maddala Uppalaiah, South: Road గల స్థిరాస్థిని నా క్లయింటుకు Mortigage చేయుటకు ఒప్పుకున్నారు. కావున ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్నచో 7 రోజులలో లిఖిత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములు చెల్లనేరవు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS,** ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal.
Cell: 9849365117

రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

సంకల్ప్ సప్తాహ్ - కృషి మహోత్సవం

మహాముత్తారం, అక్టోబర్ 6 : మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా సంకల్ప్ సప్తాహ్ – కృషి మహోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఈపీవోల ఏర్పాటు, దాని వల్ల కలిగే ఉపయోగాలు, భూసార పరీక్షలు, పీఎం కిసాన్, నానో యూరియా, డ్రోన్ స్ప్రే తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. డ్రోన్ ద్వారా ఎరువులు, పురుగు మందులు చల్లే విధానాన్ని క్షేత్ర స్థాయిలో ప్రదర్శించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎమ్ విజయభాస్కర్, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ పీఎం రత్నాకర్, ఎంపీపీ రత్నం సుభద్ర, జడ్పీటీసీ లింగమల్ల శారద, ఎవో సతీశ్ కుమార్, ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, ఎంపీవో శ్రీనివాస్, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు మార్క రాముగౌడ్, ఎంపీటీసీ శ్రీపతి సురేశ్, సర్పంచ్‌లు కుడుముల లక్ష్మి, భూషి దేవేందర్‌రెడ్డి, కొర్ర వినోద, రూపా నాయక్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పలిమెలలో..

పలిమెల : భూసార పరీక్షలతో అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి ముంజ మహేశ్ రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని లెంకలగడ్డలో ఆస్పిరేషనల్ బ్లాక్ సంకల్ప్ సప్తాహ్ – కృషి మహోత్సవ్ ఏర్పాటు చేయగా, ఏవో వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. పత్తి, మిరప పంటలు పరిశీలించి సస్య రక్షణ చర్యలను వివరించారు. కార్యక్రమంలో ఏఈవో పృథ్వీరాజ్, ఏపీవో సునీత, టీఏ ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

అందుకుతండాలో వీధిలైట్ల ఏర్పాటు

చిట్యాల, అక్టోబర్ 6 : ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అందించిన నిధులతో మండలంలోని అందుకుతండా గ్రామంలో 240 ఎల్ఈడీ వీధి లైట్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సిద్దంకి భాస్కర్ శుక్రవారం పాలక వర్గంతో కలిసి లైట్లను విద్యుత్ స్తంభాలకు బిగింపజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ హట్కార్ రజిత, ఎంపీటీసీ భూక్యా సుజాతారాజు, వార్డు సభ్యులు సంగ రాజేందర్, భూక్యా మోహన్, సుభాష్, సారయ్య, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి

మహదేవపూర్, అక్టోబర్ 6 : హరితహారంలో భాగంగా నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని ఎంపీడీవో రవీంద్రనాథ్ ఆదేశించారు. శుక్రవారం మండలంలోని అంబట్‌పల్లి సంపద వనాల్లో నాటిన మొక్కలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీవో రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

మహదేవపూర్ : కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను అందజేస్తున్న సర్పంచ్

గణపురం : కిట్లు పంపిణీ చేస్తున్న పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి

కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

మహదేవపూర్, అక్టోబర్ 6 : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీపతి బాపు అధ్యక్షతన శుక్రవారం క్రీడా మైదానాలకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. దసరా క్రీడా కానుకలుగా టీ షర్ట్స్, వాలీబాల్, క్రికెట్ కిట్లు, వ్యాయామ వస్తువులు అందజేశారు. క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం యువతకు, క్రీడాకారులకు వరం లాంటిదని ఈ సందర్భంగా శ్రీపతి బాపు అన్నారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఉమ్మడి మండల స్థాయిలో దసరా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, త్వరలో తేదీలు ప్రకటిస్తామని అన్నారు. కార్యక్రమంలో సల్మాన్ ఖాన్, కడార్ల శంకర్, సమ్మయ్య, అలీమ్ ఖాన్, వెన్నంపల్లి మహేశ్, ఇబ్రహీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

గణపురంలో..

గణపురం : మండలంలోని లక్ష్మారెడ్డిపల్లిలో పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, సర్పంచ్ ఒద్దుల విజయా అశోక్‌రెడ్డి, మైలారంలో భూపాలపల్లి ఏఎంసీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, సర్పంచ్ నల్లాని అరుణాతిరుపతి రావు స్థానిక క్రీడాకారులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో కాంతాల సుజాత, సునీత, కోమలాదేవి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **BHUPALPALLY Branch.** I issue the following notice to general public. My client intends to grant loan to **MANKU KUMAR, S/o. MALLAIAH,** Resident of Gandhi Nagar (Mylaram) by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 07 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

All that piece and parcel of the Residential House bearing Grampanchayath Door No. 2-71, consisting of having a total built up area of 325.00 Sq.ft., of A.C.C. Sheet roof admeasuring an area of 293.33 Sq.Yards, equivalent to 245.22 Sq.Mtrs., situated at Gandhi nagar village and Grampanchayth, Revenue village Mylaram, Ghanpur Mulugu Mandal, Jayashankar Bhupalpally District. within the limits of Jurisdiction of Registration Sub District, Bhupalpally, Registration District Warangal. East: G.P. Road, West: Open place of Beenavena Bixapathi, North: House of Vamshikrishna, South: House of Manku Ilaiah.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

బుగులోని జాతర వేలం ఆదాయం రూ. 1.49 లక్షలు

రేగొండ, అక్టోబర్ 6 : మండలంలోని బుగులోని వేంకటేశ్వరస్వామి జాతరలో వివిధ రకాల వస్తువుల విక్రయాల కోసం శుక్రవారం నిర్వహించిన వేలం సందర్భంగా రూ. 1.49 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ చైర్మన్ కడారి జనార్దన్, ఈవో శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని తిరుమలగిరి శివారు పాండవుల గుట్టలో నవంబరు 26 నుంచి 30 వరకు జాతర జరగనుండగా, కొబ్బరి కాయలు, లడ్డూ ప్రసాదం, పేలాలు, పుట్నాలు విక్రయించడానికి సర్పంచ్ రాణి ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. కొబ్బరి కాయలకు రూ. 1.45 లక్షలు, పేలాలకు రూ. 4 వేలకు వేలం లో వ్యాపారులు దక్కించుకున్నారు. లడ్డూ ప్రసాదానికి వేలం వాయిదా వేశామని, తదుపరి నిర్వహిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో అనిల్ కుమార్, మధుసూదన్‌రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

గణపురం, అక్టోబర్ 6 : మండల కేంద్రానికి చెందిన తాళ్లపెల్లి కృష్ణస్వామి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా అతడి కుటుంబ సభ్యులను గౌడ సంఘం అధ్యక్షుడు మార్క కొమురయ్య, సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్ పరామర్శించి, రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం నాయకులు బత్తిని శంకర్ గౌడ్, ఉచ్చాల భిక్షపతి, మార్క చిన్న మొగిలి, కుమార్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫస్టియర్‌లో గ్రూపు మార్పునకు అవకాశం

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 6 : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు పొందిన విద్యార్థులు తమకు నచ్చిన గ్రూప్‌ను మార్చుకోవడానికి ఈ నెల 9 వరకు అవకాశం కల్పించినట్లు ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కాస దేవరాజం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు అడ్మిషన్ పొందిన కళాశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించి మీడియం, గ్రూపు, సెకండ్ లాంగ్వేజీని మార్పు చేసుకోవచ్చన్నారు. అర్హులైన విద్యార్థులు అడ్మిషన్ కూడా పొందవచ్చని ఆయన తెలిపారు.

ఫారం నం.URC-2

ఛాప్టర్ XXIలో పార్ట్-I క్రింద రిజిస్ట్రేషన్ గురించి నోటీసు ఇస్తూ ప్రకటన

(కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 374(b) మరియు కంపెనీస్ (ఆథరైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014లోని రూల్ 4(1)కి అనుగుణంగా)

1. **మెస్సర్స్ కాసం ఎత్నిక్ వేర్,** ఒక భాగస్వామ్య సంస్థ కంపెనీ లిమిటెడ్ బై షేర్స్‌గా కంపెనీల చట్టం, 2013లోని ఛాప్టర్ XXIలో పార్ట్-I క్రింద నమోదు కావచ్చునని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్‌కు దరఖాస్తు చేసిందని కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366లో సబ్-సెక్షన్ (2)కు అనుగుణంగా నోటీసు ఇవ్వడమైనది.

2. **కంపెనీ ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నవి.**
కొనుగోలు, అమ్మకం, ఎగుమతి, దిగుమతి, మర్చండైజర్లు, ట్రేడర్స్, కో-ఆర్డినేటర్స్, పంపిణీదారులు మరియు/లేదా ఇతర విధంగా అన్ని రకాల అప్పారెల్స్, డ్రెస్సెస్, దుస్తులు, అవుట్ ఫిట్స్, గార్మెంట్స్, ఫ్యాబ్రిక్స్, టెక్స్‌టైల్స్, యార్న్, ఫైబర్స్, గార్మెంట్స్ కవరింగ్స్, హోసియరీ మరియు సిల్క్ లేదా అన్ని రకాల మరియు వివరణాత్మక మర్చండైజ్ మరియు అన్ని ఫైబర్‌లు, సింథటిక్ ఆర్టిఫిషియల్ & నేచురల్ ఫైబర్స్, నైలాన్, రేయాన్, జూట్ మరియు ఏవేని ఇతర ఫైబర్స్ లేదా పీచు పదార్థాల వస్త్రాల అనుబంధ ఉత్పత్తులు, ఉప-ఉత్పత్తులు మరియు అన్ని లేదా ఏదైనా వాటికి ప్రత్యామ్నాయాలు మరియు అన్ని ఇతర ఉత్పత్తులు మరియు ఫ్యాషన్ & లైఫ్ స్టైల్ ఉత్పత్తులు మరియు యాక్సరీస్‌తో వ్యవహరిస్తుంది.

3. ప్రతిపాదిత కంపెనీ ముసాయిదా మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీని డోర్ నం. 1-8-560/3,4, నక్కలగుట్ట, హనుమకొండ, వరంగల్ జిల్లా, తెలంగాణ కార్యాలయం వద్ద తనిఖీ చేసుకోవచ్చును.

4. ఈ దరఖాస్తుకు అభ్యంతరం తెలిపే ఎవరైనా వ్యక్తి తమ అభ్యంతరాన్ని వ్రాత పూర్వకంగా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, 2వ అంతస్తు, కార్పొరేట్ భవన్, జిఎస్ఐ పోస్ట్, తట్టిఅన్నారం, నాగోల్, బండ్లగూడ, హైదరాబాద్- 500068 వారికి దాని నమోదిత కార్యాలయం వద్ద భాగస్వామ్య సంస్థకు కాపీతో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 21 రోజులలోగా తెలియజేయవచ్చును.

తేది: 07-10-2023

మెస్సర్స్ కాసం ఎత్నిక్ వేర్, నమశివాయ కాసం,
శివప్రసాద్ కాసం, పుల్లూరు స్రవంతి, సంజయ్ బోహ్రా,
కాసం కేదారి, యంసాని ప్రవీణ్ కుమార్, కాసం ధనలక్ష్మి